నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 29 నవంబర్ 2023

WEDNESDAY, NOVEMBER 29, 2023


## ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు

- సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల వద్ద భారీ బందోబస్తు
- బయటి వ్యక్తులు స్థానికంగా ఉండొద్దు
- ఎన్నికల నిర్వహణలో భాగంగా 144 సెక్షన్ అమలు
- ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆరోరా కళాశాలలో : కలెక్టర్ హనుమంతు కె. జెండగే
- జిల్లాలో 10 చెక్ పోస్టుల ఏర్పాటు : డీసీపీ రాజేశ్‌చంద్ర

11లో..

## ప్రచారం పరిసమాప్తం

- చివరి రోజు భారీ రోడ్‌షోలు, ర్యాలీలు
- ఇక పోల్ మేనేజ్‌మెంట్‌పైనే అందరి దృష్టి
- పకడ్బందీగా పోలింగ్‌కు ఏర్పాట్లు
- నేడు సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది
- రేపు ఉదయం 7గంటల నుంచి పోలింగ్

11లో..



భూదాన్ పోచంపల్లిలో బీఆర్‌ఎస్ రోడ్‌షోకు హాజరైన జనం

# సాధించింది చాలా ఉంది.. సాధించాల్సింది ఇంకా ఉంది..

### మరోసారి ఆశీర్వదిస్తే మిగిలిన అభివృద్ధి పూర్తి



ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

- నిత్యం జనాల్లో ఉన్నా.. కష్ట సుఖాలను పంచుకున్నా
- పదేండ్లలో రూ.5వేల కోట్లతో ప్రగతిని పరుగులు పెట్టించాం
- కరువును పారదోలాం.. తాగు, సాగునీటిని అందించాం
- సంక్షేమానికి చిరునామా బీఆర్‌ఎస్ సర్కార్
- త్వరలో నృసింహసాగర్ రిజర్వాయర్ పనులు పూర్తి
- భువనగిరికి ఐటీ హబ్.. బీబీనగర్ వరకు మెట్రో రైలు
- కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడుతం.. మళ్లీ కరెంట్ కష్టాలే..
- మంచి మెజారిటీతో బీఆర్‌ఎస్‌ను దీవించండి
- నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- భూదాన్ పోచంపల్లి, భువనగిరిలో రోడ్ షో.. పెద్ద ఎత్తున హాజరైన జనం

వివరాలు 10లో..

'సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. కరువును పారదోలాం. సాధించింది చాలా ఉంది.. సాధించాల్సింది ఇంకా ఉంది. మళ్లీ గెలిచాక మిగిలిపోయిన పనులు, అన్ని రంగాల్లో ఇంకింత ప్రగతిని పరుగులు పెట్టిస్తాం. సంక్షేమ పాలన కొనసాగిస్తాం. బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే చెరువుల్లో నీళ్లు వస్తాయి. అదే కాంగ్రెస్ ఓటేస్తే కండ్లల్లో నీళ్లు వస్తాయి. మరోసారి ఆశీర్వదిస్తే భువనగిరిలో ఐటీ హబ్, బీబీనగర్‌కు మెట్రో రైలు తీసుకొస్తా. త్వరలోనే నృసింహసాగర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేసి కాళేశ్వరం జలాలను తీసుకొస్తాం. సీఎం కేసీఆర్ బలం, భువనగిరి ప్రజలే నా బలగం. మా గెలుపు ఎప్పుడో ఖాయమైంది. భారీ మెజార్టీ కోసమే మా ఆరాటం' అని బీఆర్‌ఎస్ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను పంచుకున్నారు.

*– యాదాద్రి భువనగిరి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*

# ఐటీ, పారిశ్రామిక కారిడార్‌గా ఆలేరు

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుతాం

ఇంటర్వ్యూ Interview

- యువతకు ఉపాధి కల్పిస్తాం
- కొండపోచమ్మ సాగర్, నవాబ్‌పేట జలాశయంతో బీడుభూములు సస్యశ్యామలం
- నియోజకవర్గంలో రూ.5 వేల కోట్ల అభివృద్ధి పనులు చేశాం
- పునర్నిర్మాణంతో ఇల వైకుంఠంగా మారిన యాదగిరి గుట్ట ఆలయం
- భూ సేకరణ బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్నాం
- ప్రతి గుంటకు కాళేశ్వరం జలాలు అందిస్తాం
- ప్రజల ఆశీస్సులతో మరోమారు గెలిచి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తా
- బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- భారీ రోడ్‌షోతో గులాబీమయమైన ఆలేరు

10లో..



ఆలేరులో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

'పదేండ్లలో ఆలేరు నియోజకవర్గంలో 5 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రగతిని పరుగులు పెట్టించాం. గతంలో ఇటుకను కూడా మార్చని యాదగిరిగుట్ట దేవస్థానాన్ని సీఎం కేసీఆర్ రూ. 1,400 కోట్లతో ఇల వైకుంఠంగా పునర్నిర్మించారు. కొండపోచమ్మ సాగర్‌తో తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలు, నవాబ్‌పేట జలాశయంతో గుండాల మండలం సస్యశ్యామలంగా మారాయి. సాగు విస్తీర్ణం మూడింతలు పెరిగింది. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడమే నా ధ్యేయం. రైతులకు లాభం చేకూరే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుతాం. ఇప్పటికే నియోజకవర్గానికి కాళేశ్వరం జలాలు తీసుకొచ్చాం. ప్రతి గుంటకు కాళేశ్వరం నీళ్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. సీఎం కేసీఆర్ ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజలు దీవెనలతో 50 వేల మెజార్టీతో గెలుస్తా' అని బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నమస్తే తెలంగాణ ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలు వివరించారు.

*– యాదగిరిగుట్ట, నవంబర్28*



ఆలేరులో బీఆర్‌ఎస్ అభ్యర్థి రోడ్‌షోలో పాల్గొన్న జనం